అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

శుక్రవారం 22 డిసెంబర్ 2023 పేజీలు : 04

# మరోసారి సిఎంగా జగనన్నే

## - ఇన్‌చార్జ్ దీపిక ఆధ్వర్యంలో సిఎం భారీ కటౌట్ - దుస్తులు పంపిణీ, అన్నదానం



భారీ కటౌట్ ఏర్పాటు చేసిన దృశ్యం



కేక్ కట్ చేస్తున్న పార్టీ ఇన్‌చార్జ్ దీపికవేణు

హిందూపురం, డిసెంబర్ 21 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగనన్నను మరోసారి సిఎంగా చేసేందుకు అందరూ నడుం బిగించాలని వైసిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్ దీపిక వేణు పిలుపునిచ్చారు. గురువారం జగన్ జన్మదినం సందర్భంగా పట్టణంలోని పాత బిపిఎల్ షోరూం వద్ద 57 అడుగుల భారీ కటౌట్‌ను ఏర్పాటు చేశారు. వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌గని, నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి, మధుమతిరెడ్డి, తదితరులు హాజరయ్యారు. నాయకులు మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా అద్భుతమైన పథకాలతో ప్రజలను ఆదుకుంటూ వారి అభివృద్ధికి అన్ని విధాల తోడ్పడుతున్నారని పథకాలను వివరించారు. ఈ సందర్భంగా పట్టణ ఏ బ్లాక్ కన్వీనర్ సాదిక్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. బి బ్లాక్ కన్వీనర్ నరేష్ నేతృత్వంలో వాలంటీర్లకు దుస్తులు పంపిణీ చేశారు. తదుపరి ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. సేవా మందిరం ప్రభుత్వ అంధుల బాలికల హాస్టల్‌లో స్వెటర్లు, 500 కోడిగుడ్లు పంపిణీ చేశారు. ఏపిఎస్ ఆర్టీసి బస్టాండ్ మున్సిపల్‌వైస్‌చైర్మన్ నేతృత్వంలో దీపిక కేక్ కట్ చేశారు. ఈ కార్య క్రమంలో జెసిఎస్ జిల్లా కన్వీనర్ మారుతిరెడ్డి, రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ జనార్ధన్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ ఫిర్దోస్‌భాను ఖలీల్, వైస్‌చైర్మన్ మహేంద్రరెడ్డి, ఖలీల్, ఎంపిపి, జెడ్‌పిటిసి, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# వైసీపీలో వీడని టెన్షన్..టెన్షన్..

## - నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ల నియామకం క్రిస్మస్ తర్వాతే.. - కసరత్తులో విరామం



అనంతపురం డిసెంబర్ 21 ప్రభాతవార్త బ్యూరో

వైఎస్‌ఆర్‌సిపి తరుపున పలు నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌ల కసరత్తుకు కొద్దికాలం పార్టీ అధిష్టాన వర్గం విరామం ఇచ్చనట్లు తెలుస్తోంది. జిల్లాలో గురువారం నుంచి సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి జిల్లాల్లోనూ వివిధ కార్యక్రమాలు ఉన్న నేపథ్యంలో క్రిస్మస్ పండుగ తర్వాతే నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ల కసరత్తును చేపట్టనున్నట్లు తెలుస్తోంది. తాత్కాలికంగా నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ల ప్రక్రియ నిలిపివేయడంతో గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో కూడా అక్కడక్కడా కొందరు నాయకులు పాల్గొన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యేలతోపాటు టికెట్లు ఆశించే ఎందరో అభ్యర్థులు జన్మదిన వేడుకల్లో చురుగ్గా పాల్గొన్నారు. పలు చోట్ల ప్లెక్సీలు కట్టి తాముకూడా టికెట్ రేసులో ఉన్నామన్నట్లు పరోక్షంగా చూపించారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లను ఎందరిని మార్చినా రాబోయే ఎన్నికల్లో టిడిపి-జనసేన కూటమి ప్రభుత్వమే వస్తుందని మార్చేది ఎమ్మెల్యేలను కాదని సీఎం జగన్‌మోహన్‌రెడ్డినే మార్చేందుకు జనం డిసైడ్ అయ్యారని ప్రతిపక్ష టిడిపి-జనసేన నేతలు ఆరోపణలు సంధించడం ప్రారంభించారు. అయినప్పటికీ ఒకవైపు సామాజిక సాధికారత బస్సు యాత్రల పేరుతో నియోజకవర్గాల్లో వైసీపీ కార్యక్రమాలు నిర్వహిస్తూ మరోవైపు రాబోయే ఎన్నికలే లక్ష్యంగా అభ్యర్థుల ఎంపికకు కసరత్తు చేస్తోంది. గత కొద్ది కాలంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, తదితర రాష్ట్ర ముఖ్యులు వివిధ సర్వే నివేదికలను పక్కన పెట్టుకుని నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ల మార్పుకి పెద్ద ఎత్తున కసరత్తు చేస్తున్నారు. కోస్తా, ఉత్తరాంధ్ర ప్రాంతాల్లో వివిధ నియోజకవర్గాల్లో కాపులు, కమ్మ సామాజిక వర్గానికి టికెట్లు దక్కించి, బిసిలకు పెద్ద పీట వేస్తూ టికెట్లు ఇచ్చేందుకు అందులో భాగంగా నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లను మార్చేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం. ఇదే సమయంలో రాయలసీమ జిల్లాల్లో రెడ్డి సామాజిక వర్గం వారికి టికెట్లు తగ్గించి బిసి, ఎస్సీ, మైనార్టీలకు టికెట్లు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు ఎక్కువ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఆయా నియోజకవర్గాల్లో వెనుకబడిన వర్గాలు, మైనార్టీల ఓట్లను దృష్టిలో ఉంచుకుని ఆయా వర్గాలకు సీట్లు పెంచేందుకు సీఎం సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. గత ఎన్నికలకంటే ఈ ఎన్నికల్లో బిసి, మైనార్టీ, ఎస్సీ సామాజిక వర్గాలకు ఎమ్మెల్యే టికెట్లు ఎక్కువ ఇవ్వాలని తద్వారా మెజార్టీ సీట్లు చేజిక్కించుకోవాలని వైసీపీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం. అందులో భాగంగా వివిధ కారణాల వల్ల సీట్లు ఇవ్వలేకపోయిన రెడ్డి, కాపు, కమ్మ, వివిధ సామాజిక వర్గాల ముఖ్య నేతలకు ఎన్నికల తర్వాత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ రూపాల్లో వారికి పెద్ద పీట వేస్తామని ఎమ్మెల్సీలు, రాజ్యసభ మెంబర్లు, కార్పొరేషన్ చైర్మన్లు తదితర వాటిలో ప్రాధాన్యత ఇస్తామని, విడివిడిగా కలిసి వారిని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణరెడ్డి నచ్చచెబుతున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా అనంతపురం జిల్లాలో మంత్రి ఉషాశ్రీ చరణ్‌కు, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, మాజీ మంత్రి మాలగుండ్ల శంకర్‌నారాయణ తదితరులను విజయవాడ నుంచి సీఎం కార్యాలయం వారు పిలిపించి ఒక విడత చర్చలు జరిపి సర్ది చెప్పినట్లు, మరో రెండు విడతల్లో చర్చలు జరిపి తుది నిర్ణయం తీసుకోనున్నట్లు తెలియవచ్చింది. ఇప్పటికే అనంతపురం జిల్లాకు సంబంధించి ముగ్గురు నలుగురికి టికెట్లు ఇవ్వలేనని వివిధ కారణాల వల్ల ఇతరులకు అవకాశం ఇవ్వాలని పార్టీ అధిష్టాన వర్గం సూచన ప్రాయంగా చెప్పిటన్లు తెలిసింది. అయితే ఆయా నియోజకవర్గాలకు బలమైన అభ్యర్థులను అన్వేషణలో భాగంగా తుది నిర్ణయం తీసుకునే విషయంలో ఇంకా కొలిక్కిరాలేదని సమాచారం. ఏదిఏమైనా వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ల మార్పు వ్యవహారం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. సంక్రాంతి పండుగ నాటికి నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌ల నియామకాలు పూర్తి అవుతాయని, పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# టిడిపి, జనసేన కలయికతోనే నీ పతనం ప్రారంభమైంది

## - మాజీ మంత్రి పరిటాల సునీత



మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

అనంతపురం, డిసెంబర్ 21 ప్రభాతవార్త బ్యూరో

సీఎం జగన్‌కు తన ఓటమి ముందే తెలిసిందని, అందుకే కాస్తైనా దీని నుంచి తప్పించుకోవాలని సీట్లు మారుస్తున్నాడని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. యువగళం-నవశకం విజయవంతమైన నేపథ్యంలో ఆమె అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో గురువారం మాట్లాడారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా కనివినీ ఎరుగని రీతిలో యువగళం నవశకం వేడుకకు 5 లక్షల మందికిపైగా జనం హాజరై లోకేష్‌ను ఆశీర్వదించారు. ఈ జనాన్ని చూసి వైసీపీ నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్, బాలకృష్ణను ఒకే వేదికపై చూసి వైసీపీ నేతల మైండ్‌బ్లాక్ అయి, ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని సునీత అన్నారు. టిడిపి, జనసేన పొత్తురెండు పార్టీల వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఏర్పాటు చేసుకుంది కాదని, అది రాష్ట్ర ప్రజల్ని వైసీపీ కబంధ హస్తాల నుంచి విముక్తి చేయడానికి చేసుకున్న పొత్తు అన్నారు. చంద్రబాబు ఎంతో ముందు చూపుతో వ్యవహరించి మినీ మేనిఫెస్టోను తీసుకొచ్చారని, ఇప్పుడు జనసేనతో కలిసి ఉమ్మడి మేనిఫెస్టోను తయారు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఉమ్మడి మేనిఫెస్టోతో జనంలోకి వస్తామని తెలియజేశారు. ప్రజలు టిడిపి, జనసేన కూటమికి భారీ విజయాన్ని అందించి, వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలన్నారు. మరో మూడు నెలల్లో తాడేపల్లి తలుపులు బద్దలు కొట్టడం ఖాయమన్నారు. పొరపాటున మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తే.. ప్రజలను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఎవరూ కాపాడలేరన్నారు. ఇప్పటికే రాష్ట్రాన్ని అదోగతిపాలు చేశారని, ఇలాంటి పరిస్థితుల్లో చంద్రబాబు నాయుడు మళ్లీ సీఎం అయితేనే పరిస్థితి మారుతుందన్నారు. మరోవైపు సీఎం జగన్ అభ్యర్థుల్ని మార్చి అలాగే కల్లబొల్లి మాటలతో జనంలోకి రావాలని చూస్తున్నారని, కానీ ప్రజలకు వ్యతిరేకత ఉన్నది కేవలం ఎమ్మెల్యేల మీద మాత్రమే కాదని, సీఎం జగన్‌మీద అంతకన్నా ఎక్కువ కోపం ఉందన్నారు. అందుకే మీరు సీట్లు మార్చినా, ఎన్ని సీట్లు చేసినా ప్రజల్లో మీపై ఉన్న వ్యతిరేకత తగ్గదన్నారు.

# మాటల్లో కాదు.. చేతల్లో చూపే ప్రభుత్వం

## - పేదల పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ - అభివృద్ధి సంక్షేమమే వైకాపా లక్ష్యం

## - సీఎం జగన్ జన్మదినం సందర్భంగా 2వేల మందికి ఇంటి పట్టాల పంపిణీ - ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్దారెడ్డి





ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి. ఇంటి పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి





హాజరైన లబ్దిదారులు , సీఎం జగన్ జన్మదిన వేడుకలులో భాగంగా కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి

కదిరి, డిసెంబర్ 21 ప్రభాతవార్త

మాటల్లో కాదు ప్రజల పక్షాన నిలబడి వారికి కావాల్సిన అన్ని సౌకర్యాలు చేతల్లో చూపే ప్రభుత్వం వైకాపా ప్రభుత్వమని ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్దారెడ్డి పేర్కొన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని కుటాగుల, మూర్తి పల్లి, బైపాస్ రోడ్డు, జగనన్న లే ఔట్లలో లబ్దిదారులకు ఇంటి పట్టాలను ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్దారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పేదల పక్షపాతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని నిరంతరం ప్రజా సంక్షేమానికి పాటుపడే గొప్ప నాయకుడని తెలిపారు. పేదలు ఇబ్బందులు ఎదుర్కొనకూడదన్న ఉద్దేశ్యంతో వారందరికీ ఇంటి పట్టాలతోపాటు గృహాలు మంజూరు చేసే బృహత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటిని సమానంగా ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. వివక్షతకుతావు లేకుండా కులమతాలు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తూ ముందుకు సాగుతున్నామని జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు బురదజల్లే కార్యక్రమాలు చేస్తున్నారని ఆరోపించారు. గతంలో ఏనాడు లేని విధంగా పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అందజేస్తున్నామని మరోవైపు రేషన్‌కార్డులు కలిగి ఉండి అర్హత కలిగిన పేదలకు ఇంటి పట్టాలను అందజేస్తున్నామన్నారు. ఇప్పటికే కదిరి మున్సిపాలిటీ పరిధిలో 4వేల మందికిపైగా ఇంటి పట్టాలను అందజేశామని, వారందరికీ గృహ నిర్మాణాలను కూడా మంజూరు చేశామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మున్సిపల్ పరిధిలో 2వేలకుపైగా ఇంటి పట్టాలను అందజేశామన్నారు. ఆ స్థలంపై సంపూర్ణ హక్కులు కలిగించి విక్రయించే వెసులుబాటు కూడా వైకాపా ప్రభుత్వం కల్పించిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇంత పెద్ద ఎత్తున పేదల పక్షాన నిలబడిన దాఖలాలు లేవన్నారు. ఎవరెన్ని విమర్శలు చేసినా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నామని వారందరికీ ప్రజలే బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఇంకా ఎవరైనా అర్హత కలిగిన లబ్దిదారులు ఉంటే అధికారులను సంప్రదించాలని వారందరికీ ఇంటి పట్టాలను అందజేయడం జరుగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపాను అఖండ మెజార్టీతో గెలిపించుకుని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత, అవసరం మనందరిపై ఉందన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యేకు వైకాపా నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్‌ఆర్‌సిపి నాయకులు, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు :**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే సిద్దారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. అనంతరం కాలేజ్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరంతరం పేదల పక్షాన నిలబడే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముఖ్యమంత్రి జగన్ జన్మదిన వేడుకలు

## - నగర వ్యాప్తంగా అంబరాన్ని అంటిన సంబరాలు



జిల్లా వైకాపా కార్యాలయంలో కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, డిసెంబర్ 21 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను అనంతపురం నగరంలో గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా వైకాపా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి,



బుల్లెట్ బైకును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, ఎడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత, ఆర్టిసి రీజనల్ చైర్మన్ మాల్యవంతం మంజులతోపాటు పెద్ద ఎత్తున వైసీపీ ప్రజా ప్రతినిధులు నేతలు పాల్గొన్నారు. అదే విధంగా నగరంలోని రాఘవేంద్ర స్వామి దేవాలయంలో వైసీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో బిసి విభాగం రీజనల్ కోఆర్డినేటర్ బిసి రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే, జడ్పి చైర్మన్‌లు పాల్గొన్నారు. అదే విధంగా డీలర్ల సంఘం అర్బన్ అధ్యక్షులు చెన్నారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను ఎమ్మెల్యే అనంత చేతులు మీదుగా కట్ చేయించారు. నగరంలోని నవోదయ కాలనీలో వైసీపీ యువజన విభాగం నాయకులు సాకే మురళీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను ఎమ్మెల్యే అనంతతోపాటు మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, కార్పొరేటర్ సంపంగి రామాంజినేయులు, మాజీ కార్పొరేటర్ పోతులయ్యాలు కట్ చేశారు. అదే విధంగా సాయంత్రం సాంస్కృతిక విభాగం జిల్లా కోఆర్డినేటర్ రిలాక్స్ నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఉమ్మడి మధన్‌మోహన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించే రాతిధూళం లాగుడు పోటీల పోస్టర్లను ఆవిష్కరించి విజేతలకు అందించే బుల్లెట్ బైకును ఎమ్మెల్యే అనంత చేతులు మీదుగా ఆవిష్కరించి ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేశారు. ఆయా కార్యక్రమాలలో పెద్ద ఎత్తున వైసీపీ నేతలు పాల్గొన్నారు.

# సంక్షేమ ప్రధాత సీఎం జగన్ : ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి





రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మావతి, మాజీ మంత్రి శమంతకమణి, రాష్ట్ర పాఠశాల విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి తదితరులు , సీఎం జగన్ పుట్టిన రోజు సందర్భంగా రక్తదానం చేస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

అనంతపురం, డిసెంబర్ 21 ప్రభాతవార్త బ్యూరో

సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ ప్రధాతగా చిరస్థాయిగా నిలిచిపోతారని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. బుక్కరాయ సముద్రం మండలం ఎస్‌ఆర్‌ఐటి కళాశాలలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యేతోపాటు వైఎస్‌ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, ఎమ్మెల్సీ శమంతకమణి, మాజీ ఎమ్మెల్యే యామినీ బాల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జగనన్న సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబం లబ్ది పొందేలా చేశారన్నారు. గతంలో నియోజకవర్గంలో నీటి కోసం అనేక ఇబ్బందులు పడ్డామని, జగనన్న ముఖ్యమంత్రి అయిన తర్వాత శింగనమల చెరువుని లోకలైజేషన్‌చేసి ప్రతి చెరువుకు నీటిని అందిస్తున్నామన్నారు. శింగనమలలో 2024లో ఎమ్మెల్యేగా గెలిచి జగనన్నకు బర్త్‌డే గిఫ్ట్‌గా అందిస్తామన్నారు.

**430 మంది రక్తదానం :**

రక్తదాన శిబిరానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి వచ్చిన కార్యకర్తలు, నాయకులు, అభిమానులు దాదాపు 430 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో ప్రజా ప్రతినిదులు, మండలాల నాయకులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

02ATP27_02ATP27.qxd 21-12-2023 PM 10:28 Page 1



## ఈ నెల 23న వైకుంఠం ఏకాదశి..

**కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త**



కళ్యాణదుర్గంలో వెలసినటువంటి శ్రీ లక్ష్మి వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో స్వస్తి శోభకృత్ నామ సంవత్సర మార్గ శిర శుద్ధ ఏకాదశి రోజున సప్తద్వారాలతో ఉత్తర ద్వారా దర్శనం, స్వామి వారికి విశేషాలంకరణ అన్నదాన కార్యక్రమాలు జరుపబడును కావున పైనతెలిపినటువంటి పూజల లో ప్రతి ఒక్కరూ పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరుచున్నాము. అలాగే పైన తెలిపినటువంటి పూజలకు ప్రతి ఒక్కరూ సహకరించవలసిందిగా కోరుచున్నాము వస్తు రూపేణ, ధన రూపేన, ధాణ్యరూపేణ భక్తుల అనుకూలంబట్టి సహకరించవ లసిందిగా కోరుచున్నామన్నారు. ఈ నెల 23న వైకుంఠ ఏకాదశి కార్యక్రమా లు.. ఉదయం 3 గంటలకు స్వామి వారికి సుప్రభాత సేవ, అభిషేకము. ఉదయం 4:30 నిముషాలకు వృశ్చిక లగ్న పుష్కరాంశంలో ఉత్తర ద్వార దర్శనం, 24న ఉ దయం 9:00 గంటలకు తిరుప్పాడ సేవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ వారు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## ఘనంగా సీఎం జగన్మదిన వేడుకలు

**కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త**



సీఎం జన్మదినం సందర్భంగా కేక్‌ను కట్ చేస్తున్న దృశ్యం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి స్వగృహంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. నారాయణ పురం సర్పంచు వెంకటేషులు హులికల్లు తిమ్మప్ప గుబునపల్లి భాస్కర్‌రెడ్డి శెట్టూరు తిప్పేస్వామి శెట్టూరు హనుమంతరాయుడు కొత్తూరు సర్పంచు బాబు కంబదూరు బొమ్మయ్య, వైఎస్ఆర్‌సిపి నాయకులు పాల్గొన్నారు.

## జనవిజ్ఞాన వేదిక అధ్వర్యంలో మండలస్థాయి చెకుముకి పరిక్షలు

**బ్రహ్మసముద్రం డిశంబర్ 21 ప్రభాతవార్త,**



ప్రశ్నాపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని జడ్‌పిహెచ్ పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక అధ్వ ర్యంలో మండలస్థాయి చకిముకి సైన్స్ పరిక్షలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంను ప్రదానోపాద్యాయుడు చంద్రమౌళి అధ్యక్షతన విద్యార్థులకు చకిముకి పరిక్షలు నిర్వహించి ఉత్తీర్ణత సాదించిన వారిని జిల్లాస్థాయికి తీసుకెళ్తామని జనవిజ్ఞానవేదిన మండల ఇన్‌చార్జ్ చన్నమల్లప్ప తెలిపారు. మండల వ్యాప్తంగా 25 మంది విద్యార్తుల చకిముకి పరిక్షల్లో పాల్గొన్నట్టు తెలిపారు. అనంతరం సైన్స్ టీచర్‌లు సైన్స్‌పై విధ్యార్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టీచర్‌లు గౌతమి, సురేష్ పాల్గొన్నారు

## విధ్యార్థులు ట్యాబ్‌ల ద్వారా సాంకేతిక విధ్యను అభ్యసించాలి తహశీల్దార్ వాణిశ్రీ

**బ్రహ్మసముద్రం డిశంబర్ 21 ప్రభాతవార్త,**



కార్యక్రమంలో మాట్లాడుతున్న తహశీల్దార్ వాణిశ్రీ

విధ్యార్థులు ట్యాబ్‌ల ద్వారా సాంకేతిక విద్యను అభ్యసించాలి ఉన్నతశిఖరాలకు చేరుకోవాలని తహశీల్దార్ వాణిశ్రీ అన్నారు. మండల కేంద్రంలోని బాలయోగి గురుకుల పాఠశాలలో ప్రిన్సిఫాల్ సత్యావతమ్మ, వైస్‌ప్రిన్సిఫాల్ కృపమ్మ అధ్వర్యంలో జగన్ జన్మదిన సందర్భంగా 8వ తరగతి విధ్యార్థులకు బైజ్యూస్ యాప్‌లతో విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణి చేయాలన్న కార్యక్రమంలో భాగంగా బాలయోగి గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమానికి ఎంపిడీఓ దాసానాయక్, ఎంఈఓ ఓబుళపతి, జిల్లా ఏడీసీసి డైరెక్టర్ రామాంజినేయులు కార్యక్రమానికి ముఖ్య అథిదులుగా హాజరై విధ్యార్థులకు ట్యాబ్‌ల పంపిణి చేశారు అనంతరం విధ్యార్థులకు ట్యాబ్‌ల ద్వారా విధ్యను పెంపొందించుకొని మండలానికి గత సంవత్సరం రాష్ట్రస్థాయి అవార్డు తెచ్చిన కీర్తిలాగ ఈ సంవత్సరం బ్రహ్మసముద్రం మండల పేరును రాష్ట్రం మెత్తం వినిపించేలా ర్యాంక్‌లు సంపాదించాలని అన్నారు.

## ఘనంగా జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**బ్రహ్మసముద్రం డిశంబర్ 21 ప్రభాతవార్త,**



కేక్ కట్‌చేస్తున్న దృశ్యం

మండల వ్యాప్తంగా వైసీపి నాయకులు కార్యకర్తలు వైసీపి అధినేత ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో మండల కన్వీనర్ బసవరాజు, పాలబండ్ల చంద్రశేఖర్ అధ్వర్యంలో వైయస్ విగ్రహానికి పూలమాలవేసిన అనంతరం జన్మదిన సందర్భంగా కేక్‌కట్‌చేసి సంభరాలు జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్‌లు తిమ్మారెడ్డి, సునితమ్మ, వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని పిల్లలపల్లి గ్రామంలో ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి అద్వర్యంలో వైసీపి కార్యకర్తలతో కలిసి ఘనంగా జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

**బెలుగుప్ప, డిసెంబర్ 21 ప్రభాతవార్త**



కేక్ కట్ చేస్తున్న వైఎస్ఆర్‌సిపి మండల నాయకులు

మండల కేంద్రం లో మహానేత వైఎస్. రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా భారీ కేక్‌ను ఏర్పాటు చేసి ఎంపిపి పెద్దన్న, మండల కన్వీనర్ మచ్చన్న, సింగిల్ విండో ప్రెసిడెంట్ శివలింగ, జడ్పిటిసి మమత త్రిలోక్‌నాథ్‌రెడ్డిల ఆధ్వర్యంలో 51 సంవత్సరాల జన్మదిన కార్యక్రమాన్ని కేక్‌ను ఏర్పాటు చేసి కట్ చేసి వచ్చిన వైకాపా నాయకులకు, ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మచ్చన్న మాట్లాడుతూ.. జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమ పాలన కొనసాగాలంటే మరల ముఖ్యమంత్రిగా జగన్‌నే ఎన్నుకోవాలని కోరారు. ప్రజలకు విద్య, వైద్యం, తదితరాలే కాకుండా అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో ప్రజలకు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. ప్రభుత్వ వైద్య శాలలో ఉన్న రోగులకు మండల వైకాపా నాయకులు డాక్టర్ కార్తిక్‌రెడ్డి ఆధ్వర్యంలో బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్‌సిపి నాయకులు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కెజిబివిలో ట్యాబుల పంపిణీ

**బెలుగుప్ప, డిసెంబర్ 21 ప్రభాతవార్త**



ట్యాబులను పంపిణీ చేస్తున్న ఎంఈఓ మల్లారెడ్డి

మండల కేంద్రంలో కెజిబివి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 8వ తరగతి విద్యార్థులకు ట్యాబులను మండల విద్యాధికారి మల్లారెడ్డి, మండల ప్రజా ప్రతి నిధులు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి పెద్దన్న మాట్లాడుతూ.. విద్యార్థిని, విద్యార్థులకు వేల కోట్ల రూపాయలు చదువులకు ఖర్చు చేస్తున్నారని జగన్‌మోహన్‌రెడ్డిని అభినందించారు. మీరు చదువుల్లో రాణించాలన్నారు. ముఖ్యమంత్రి విద్య, వైద్యంకు వేల కోట్లు ఖర్చు చేస్తున్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ నాగరత్నభాయి, మండల వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దర్గాహోన్నూరులో బాబు ష్యూరిటి.. భవిష్యత్తుకు గ్యారెంటి...

**బొమ్మనహాళ్, డిసెంబర్ 21 ప్రభాతవార్త:**



మేనిఫెస్టోలను అందిస్తున్న తెదేపా నాయకులు.

మండల పరిధిలోని ద ర్గా హో న్నూ రు గ్రామంలో తెలుగుదేశం పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ఆదేశాల మేరకు గురువారం బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గారెంటి కార్యక్రమాన్ని తెదేపా నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటా తిరుగుతూ తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. అనంతరం తెదేపా బిసిసెల్ ఉపాధ్యక్షులు కేశప్ప మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టేది ఖాయమన్నారు. తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే వారికి సంవత్సరానికి రూ.15వేలు, ఆడబిడ్డ నిధి క్రింద 18సంవత్సరాలు నిండిన ప్రతి స్త్రీకి నెలకు రూ.1500, దీపం పేరుతో ప్రతిఇంటికి సంవత్సరానికి 3గ్యాస్ సిలెండర్లు ఉచితం, మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, 20లక్షల మంది నిరుద్యోగులకు నెలకు రూ.3వేలు నిరుద్యోగ బృతి, ప్రతి రైతుకు సంవత్సరానికి రూ.20వేలు ఆర్థిక సహాయం తదితర పథకాలతో ప్రతి ఇంటికి సంవత్సరానికి రూ.1,22,000ఆర్థిక సహాయం చేయబోతోందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా పార్టీ నాయకులు ముక్కన్న, మహమ్మద్ రఫీ, సల్మాన్, వలి, ఆనంద్, నాగరాజు, హేమంత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్చెల్సీ కాలువపై వంతెన నిర్మించండి

### రైతులు, స్కూల్ విద్యార్థులు కష్టాలు పట్టించుకోండి...

### గంగలాపురం ప్రజల ఆవేదన..

**కణేకల్లు, డిసెంబర్ 21 ప్రభాతవార్త:**



వినతిపత్రం అందిస్తున్న గంగలాపురం ప్రజలు...

మండల కేంద్రం లోని శ్రీ చిక్కనేశ్వర వడియార్ చెరువు నుండి హెచ్చెల్సీ కాలువకు నీరు పంపిణీ అయ్యే బ్రిడ్జి గత కొద్ది రోజుల క్రితం కూలిపోయిందని, అధికారులు, ప్రజా ప్రతినిధులు సందర్శించి గంగలాపురం గ్రామస్తులకు రావడం పోవడం ఇబ్బందిగా మారిందని తక్షనమే యుద్ద ప్రాతిపదికన రహదారిని ఏర్పాటు చేయాలని ఆ గ్రామ ప్రజలు గురువారం హెచ్చెల్సీ కార్యాలయం ముందు నిరసన తెలిపి సిబ్బందికి వినతిపత్రం అందించారు. అనంతరం గంగలాపురం రైతులు రమేష్, తెదేపా నాయకులు ఆనంద్, చాంద్‌బాషాలు మాట్లాడుతూ దాదాపు నెల రోజులకు గడుస్తున్నా అధికారులు గానీ, ప్రజా ప్రతినిధులు గానీ పట్టించుకోలేకపోవడం బాధాకరమన్నారు. కణేకల్లు నుండి మా గ్రామానికి వచ్చి పోవడానికి అర కిలోమీటరు ఉన్న ఏకైక రహదారి ఉండేదని, బ్రిడ్జి కాస్త కూలిపోవడంతో రైతులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గంగలాపురం నుండి కణేకల్లుకు రైతులు వరి ధాన్యాన్ని తీసుకువెళ్లాలంటే దాదాపు 20కిలోమీటర్లు దూరం పోవాల్సి ఉంటుందని, మా గ్రామం నుండి కణేకల్లుకు వెళ్లే విద్యార్థులు కూలిన బ్రిడ్జిపైనే నడుస్తూ ఎప్పుడు ప్రమాదం సంభవిస్తుందోని బిక్కుబిక్కుమంటున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి యుద్ద ప్రాతిపదికన బ్రిడ్జిని నిర్మించాలని ఆ గ్రామస్థులు కోరారు.

## 1998డిఎస్సీ ఉపాధ్యాయుల జీవితాల్లో వెలుగు నింపిన జగన్....

**రాయదుర్గం, డిసెంబర్ 21 ప్రభాతవార్త:**



ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాబిషేకం చేస్తున్న ప్రభుత్వ విప్ కాపు

1998డిఎస్సీ ఉపాధ్యాయుల జీవితాల్లో వెలుగు నింపిన వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని 1998డిఎస్సీ ఎంటిఎస్ ఉపాధ్యాయులు అన్నారు. జగనన్న పుట్టిన రోజు సందర్భంగా గురువారం పట్టణంలోని వినాయకసర్కిల్‌లో ప్రభుత్వవిప్ కాపు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో 1998 ఎంటిఎస్ ఉపాద్యాయులు సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జగన్ వల్లనే తమ జీవితంలో వెలుగు వచ్చిందని తమ ఉద్యోగాలు క్రమబద్ధం చేయాలని పూర్తిసాయి జీవితాలు ఇవ్వాలని, పదవి విరమణ వయస్సు 62సంవత్సరాలకు పొడిగించాలని ఎంటిఎస్ ఉపాద్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఉపాద్యాయులు శర్మస్‌సాహెబ్, ముస్టూరురెడ్డి, యూనస్, వీరేష్, ఇబ్రహీం, ఈశ్వర్‌రెడ్డి, రహీమ్, సుమలత, శాంతకుమార్, గౌస్, కిషోర్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి విగ్రహం ఏర్పాటుకు విరాళం....

**రాయదుర్గం, డిసెంబర్ 21 ప్రభాతవార్త:**



విరాళం అందిస్తున్న బండి కిష్టప్ప....

హీరేహాళ్ మండలంలోని కాదలూరు గ్రామంలో మహర్షి వాల్మీకి విగ్రహం ఏర్పాటుకు రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు బండికిష్టప్ప విరాళం అందించారు. గురువారం గ్రామానికి చెందిన వాల్మీకి కమిటి సభ్యులు మారెన్న, తెలుగుదేశం పార్టీ నాయకుడు పాటిల్ మోహన్‌రెడ్డి తో కలిసి రాయదుర్గం పట్టణంలోని బండి కిష్టప్ప స్వగృహానికి వచ్చి విరాళం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గంలో అనేక గ్రామాల్లో వాల్మీకి విగ్రహం ఏర్పాటుకు విరాళాలు అందించినట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే కాదలూరులో విగ్రహం ఏర్పాటుకు రూ.10,100విరాళం అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి కార్యదర్శి ఎన్‌టి సిద్దప్ప, ఉపాధ్యక్షులు మలకన్న, కోశాధికారి బండి చంద్రశేఖర్, ఉప కోశాధికారి పైతోట రఘు, సేవా సమితి యువత హరీష్‌కుమార్, ప్రధాన సలహాదారుడు తలారి రాజప్ప, మీడియా సలహాదారుడు తలారి మల్లయ్య, సభ్యులు ప్రకాష్, సిద్దలింగప్ప, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలపై పన్నుల భారం మోపుతున్న ప్రభుత్వం

**హిందూపురం టౌన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

వైసిపి ప్రభుత్వం ప్రజలపై పన్నుల భారం మోపుతోందని బిజెపి నాయకులు అన్నారు. గురువారం స్థానిక బిజెపి నాయకులు ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నాలుగు సంవత్సరాల వైసిపి పాలనలో పెంచిన చార్జీలను నిరసిస్తూ ఈ నెల 23వతేదీన మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. వివిధ రూపాల్లో పన్నులతో వైసిపి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపుతోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ చార్జీలు తగ్గించే వరకు ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు రమేష్‌రెడ్డి, అమర దేవేంద్ర, రమణమూర్తి, చలపతి, రవితేజరెడ్డి, భాగ్యలక్ష్మి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెకుముకి పోటీలకు విద్యార్థినిలు

**డి.హిరేహాళ్ డిసెంబరు 21 ప్రభాతవార్త**



జిల్లా స్థాయి చెకుముకి ఎంపికైన విద్యార్థులు

మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి సైన్స్ పరీక్షల్లో ప్రతిభ కనపరచిన విద్యార్థినిలు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు తెలిపారు. గురువారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయురాలు టి.రామాంజనమ్మ సహకారంతో చెకుముకి పోటీలు నర్వహించడం జరిగిందని యూటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు ఆర్.మోహన్‌బాబు చెప్పారు. చెకుముకి సైన్స్ 2023 సంబరాల్లో బాగంగా నిర్వహించిన ఈ పోటీ పరీక్షల్లో మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు హెచ్.సిద్దాపురం, డి.హిరేహాళ్, పులకుర్తి, సోమలాపురం, కేజీబీవీ, మహాత్మ జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాల విద్యార్థులు హాజరయ్యారన్నారు. మండల స్థాయిలో నిర్వహించిన ఈ పోటీ పరీక్షల్లో కేజీబీవీ పాఠశాల విద్యార్థినిలు ప్రస్థమ స్థాయిలో త్వరలో జిల్లా స్థాయిలో జరిగే చెకుముకి సైన్స్ పోటీలకు అర్హత సాధించినట్లు వారు చెప్పారు. ఎంపికైన విద్యార్థినిలను ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఇందులో ఉపాధ్యాయ బృందం నాగరాజు, హరినాథ్, వాణి, వరలక్ష్మి, అనిత, ఉరుకుందప్ప పాల్గొన్నారు.

## కరవు సహాయక చర్యలు చేపట్టాలి

**డి.హిరేహాళ్ డిసెంబరు 21 ప్రభాతవార్త**



వినతి పత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

తీవ్ర వర్షాభావ పరిస్థితులతో అన్నదాతలు పూర్తిగా నష్టపోయారని ప్రభుత్వం తక్షణం కరవు సహాయక చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాలని సిపిఎం నాయకులు వినతి పత్రం అందజేశారు. గురువారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలోని 1వ సచివాలయంలో సిపిఎం నాయకులు ఎన్.లోకేష్, ఎం,మల్లికార్జున కరవు పరిస్థితులను వివరిస్తూ వినతి పత్రం అందించారు. ఖరీఫ్ పంటతో పాటు రబీ పంట కూడా రైతులకు చేతికందక నష్టాలు కలిగించిందని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. కౌలు రైతులను ఆదుకోవాలి, రైతులకు రుణమాఫీ చేయాలి, ఉపాధి హామీ పథకం ద్వారా వ్యవసాయ కూలీలకు 200ల రోజులు పనిదినాలు కల్పించి రోజుకు రూ.600లు కూలీ ఇవ్వాలని వినతిలో వారు డిమాండ్ చేశారు. బోరు బావుల కింద 60 వేల ఎకరాల్లో మిరప సాగుచేసిన అన్నదాతలు కోట్ల రూపాయకులు వెచ్చించి పూర్తిగ నష్టపోయారని రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాకు రూ.10వేల కోట్ల ప్యాకేజీ ప్రకటించి అమలు పరచాలి, పంటలు సాగుచేసి నష్ట పోయిన రైతులకు ఎకరాకు రూ.50వేలు, వర్షాభావంతో విత్తనం వేయలేని అన్నదాతకు ఎకరాకు రూ.30వేలు పరిహారం మంజూరుచేయాలని వినతిలో కోరారు. పలు డిమిండ్లతో కూడిన వినతి పత్రాన్ని వారు అందించి ఈ వినతిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలని సచివాయ సిబ్బందికి తెలిపారు.

## ఎంపి నిధులతో కొండూరులో అభివృద్ధి పనులు

**లేపాక్షి, డిసెంబర్ 21 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న టిడిపి మండల కన్వీనర్ జయప్ప

రాజ్యసభ సభ్యుడు రవీంద్రకుమార్ అభివృద్ధి నిధులతో కొండూరులో 3.5 లక్షల రూపాయల వ్యయంతో తిమ్మగానపల్లి ఒకటిన్నర లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు టిడిపి మండల కన్వీనర్ జయప్ప తెలిపారు. కొండూరులో 3.5 లక్షలతో పూర్తిచేసిన డ్రైనేజి రహదారి నిర్మాణ పనులను పూర్తి చేసినట్లు తెలిపారు. అదేవిధంగా తిమ్మగానపల్లిలో ఒకటిన్నర లక్షలతో కల్వర్టు, మురుగునీటి కాలువను పూర్తిచేయడం జరిగిందన్నారు. తెలుగుదేశం పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లోను అభివృద్ధి చెందిందన్నారు. గ్రామ గ్రామాన అభివృద్ధి పనులతోపాటు పాఠశాల భవననిర్మాణాలు, ప్రహరీగోడ నిర్మాణాలను కూడా పూర్తి చేయడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మొక్కలు పెంపకానికి టిడిపి కోట్లాది నిధులు వెచ్చించడంతో పాటు మొక్కలను సంరక్షించడం జరిగిందన్నారు. త్వరలో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పర్యటనకు వస్తున్నారని టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్ నంజుండప్ప, సిద్దలింగప్ప, అశ్వత్థ, తిరుమలేష్, నాగ, వెంకటేష్, తిమ్మగానపల్లి నరసప్ప, జయరాం, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కళాశాలలో అన్నదాన కార్యక్రమం

**చిలమత్తూరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త**



అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా స్థానిక డివి అండ్ ఆర్ జూనియర్ కళా శాలలో గోరంట్ల మండల జెడ్‌పిటిసి అనూష, వైసిపి నాయకులు నాగరాజుయాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చాగలేరు సర్పంచు జయలలిత జనార్ధన్‌రెడ్డి, వైస్‌ఎంపిపిలు బయ్యప్ప, శ్రీనివాసులు, బాబు, ప్రసాద్, అంజలి, నాగరాజ్‌యాదవ్, యువసేన టీం అనిల్, వసీం, మొహమ్మద్, నదీమ్, తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ ఆధ్వర్యంలో సిఎం జన్మదిన వేడుకలు

### -విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

**హిందూపురం, డిసెంబర్ 21 ప్రభాతవార్త**



ప్రసంగిస్తున్న ఆగ్రోస్ చైర్మన్ నవీన్

సిఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఏపి ఆగ్రోస్ కార్పోరేషన్ చైర్మన్ నవీన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేశారు. తదుపరి నవీన్ మాట్లాడుతూ సంక్షేమ ఫలాల సూర్తిప్రదాత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సిఎంగా చేయాల్సిన బాధ్యత మనందరిపై వుందన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సోషల్ మీడియాకు దూరంగా వుండాలని, తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం వివిధ కళాశాలల నుండి వచ్చిన విద్యార్థులకు బ్యాగులను నవీన్ అందచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, కౌన్సిలర్లు అయూబ్‌ఖాన్, ఇర్షాద్, సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, బిసిలమానేపల్లి వేణుగోపాల్‌రెడ్డి, సంతేబిదనూరు రామాంజి, తదితరులు పాల్గొన్నారు.

## కొండూరు వేణు ఆధ్వర్యంలో వేడుకలు



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

**హిందూపురం, డిసెంబర్ 21 ప్రభాతవార్త**

వైసిపి మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కోల్డ్ స్టోరేజ్‌లో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి జగన్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో చిలమత్తూరు నాగరాజుయాదవ్, కొడికొండ సర్పంచు రాజారెడ్డి, ఎంపిటిసి జగన్, శేషాపురం సోమశేఖర్‌రెడ్డి, బసిరెడ్డి, ఫైరోజ్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## కళ్లకు గంతలు కట్టుకుని నిరసన

**చిలమత్తూరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త**



కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

అంగన్‌వాడీలు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ గురువారం 10వ రోజు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఫిరంగ్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. అప్పటి వరకు ఉద్యమం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు నరసింహప్ప, లక్ష్మినారాయణ, రామచంద్ర, అంగన్‌వాడివర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు శోభారాణి, రామతులసి, పద్మావతి, జయమ్మ, వనజ, సునీత, మాలిని, ఈశ్వరమ్మ, శారద, పుణ్యవతి, తులసి, తదితరులు పాల్గొన్నారు.

## జెవివి ఆధ్వర్యంలో చెకుముకి పోటీలు

**చిలమత్తూరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ మండల స్థాయి పోటీలు నిర్వహించారు. మండల స్థాయిలో 9 జట్లు పాల్గొనగా కొడికొండ ఉన్నత పాఠశాల జట్టు స్వాతి, గీత, రామ్‌చరణ్‌లు మొదటి స్థానం సాధించారు. ఉన్నత పాఠశాల సోమగట్టకు చెందిన అర్చన, రోహిణి, శిరీషలు రెండవ స్థానం సాధించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఇఒలు పద్మప్రియ, సాల్మన్‌రాజ్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివేకానందమూర్తి, జనవిజ్ఞానవేదిక చిలమత్తూరు మండల శాఖ అధ్యక్షులు అలీముల్లా, అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిఎం జగన్‌తోనే సంక్షేమ విప్లవం

### వైఎస్ జగన్‌జన్మదిన వేడుకలలో ఎమ్మెల్యే అనంత,జెడ్పీ చైర్మన్ గిరిజమ్మ, సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణనాయక్.

**అనంతపురం రూరల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త:**



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే, సర్పంచ్,నాయకులు

రాష్ట్ర ముఖ్యమంత్రి, వైకాపా అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమ విప్లవం కొనసాగుతుందని అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, రుద్రంపేట సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్. పేర్కొన్నారు. గురువారం రుద్రంపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణనాయక్ హాజరై నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహంను ఆవిష్కరించి సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సంద ర్భంగా కేక్‌కట్‌చేశారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి, వైకాపా అధినేత సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 51వ జన్మదిన వేడుకలను రుద్రంపేటలో ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. జగన్న నిండు నూరేళ్లు ఆరోగ్యంగాను, కుటుంబ సభ్యులతో సంతోషమంగా జీవించాలని ఆ దేవుని కోరుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో వైస్ జగన్ సిఎం అయిన తరువాతరాష్ట్రప్రజలందరుసుఖ సంతోషాలతోజీవించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్ ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకవస్తుంటే టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు సైందవుడిలా మారి అడ్డుకోవడం జరుగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో బాబుకు ప్రజలు బుద్దిచెప్పిసిఎంజగన్‌నుమళ్ళీముఖ్యమంత్రినిచేస్తారన్నారు. జగన్నపాలనలోం రాష్ట్రంలోనిఅర్హులైనవారిఅందరికిప్రభుత్వసంక్షేమపథకాలఅందయడంజరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ సలహ మండలి చైర్మన్ ఆలమూరు సుబ్బారెడ్డి, జెడ్పిటిసిచంద్రకుమార్, ఎంపిటిసిమహబూబ్‌బీసాధిక్, వార్డుసభ్యులు, సరస్వతి, శిరోమణీ, సుభద్రమ్మహనుమంతు, జెసిఎస్‌కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, రూరల్ కన్వీనర్ హుస్సేన్, వైకాపానాయకులు ప్రకాష్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ కుళ్లాయప్ప, మాజీ ఎంపిటిసిరాఘవరెడ్డి, తిరుపతినాయుడు, సంజీవులు, వెంకటరాముడు, నవీన్, వడ్డే సుధాకర్, నాగరాజు, రామ్మూర్తి నాయక్, విజయ్, వెంకటేస‌నాయక్, రాజునాయక్, పరందామ, వెంకటేష్, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, పంచాయితీ సిబ్బంది, వలంటర్లీ ,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ చూడండి బహుమతులు గెలుచుకోండి

అనంతపురం, డిసెంబర్ 21 ప్రభాతవార్త బ్యూరో

వారం వారం సరికొత్త సినిమాలకు అందించే జీ తెలుగు ఈ ఆదివారం మరో బ్లాక్ బస్టర్ సినిమాతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. కామెడీ అండ్ ఎమోహన్ డ్రామాగా ప్రేక్షకులను మెప్పించిన మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా అందించనుంది. టాలివుడ్ స్వీటీ అనుష్క శెట్టి, టాలెంట్ హీరో నవీన్ పొలిశెట్టి నటించిన మఇస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి డిసెంబర్ 24, ఆదివారం సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి కథ లండన్‌కు చెందిన మాస్టర్‌ను చెఫ్ అయిన అన్విత రవళి శెట్టి (అనుష్క శెట్టి పాత్ర) జీవితం చుట్టూ తిరుగుతుంది. పెళ్లికాకుండానే తల్లి కావాలని నిశ్చయించుకుని, స్టాండప్ కమెడియన్ సిద్దు పొలిశెట్టి( నవీన్ పొలిశెట్టి)ని తన బిడ్డకు తండ్రిగా ఎంచుకుంటుంది. అన్విత ఉద్దేశ్యం తెలియని సిద్దు ఆమెతో ప్రేమలో పడతాడు. ఆమె ఉద్దేవాల గురించి తెలుసుకుని షాక్ అవుతాడు. సిద్దూ అన్విత నిర్ణయానికి అంగీకరిస్తాడా..? అన్విత ఈ నిర్ణయం తీసుకోవడానికి కారణమేంటి..? అనే ప్రశ్నలకు సమాధానాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే. అన్విత ప్రయాణం తప్పకుండా అందరి హృదయాలను హత్తుకుంటుంది. అనుష్క శెట్టి, నవీన్ పొలిశెట్టి ప్రధాన పాత్రలో నటడించిన ఈ చిత్రంలో మురళీశర్మ, అభినవ్ గోమఠం, నాజర్, సోనియా దీప్తి, జయసుధ, తులసి, మహేష్ ఆచంట, భద్రం తదితరులు ఇతర పాత్రల్లో నటించారు. మహేష్‌బాబు పి దర్శకత్వం, యూవి క్రియేషన్స్ నిర్మాణంలో రూపొందిన ఈ సినిమా థియేటర్‌లో ప్రేక్షకులను మెప్పించింది. వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా ప్రసారం కానున్న ఈ సినిమాను మీరూ మిస్సవకండి.. వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌ను మరింత ఉత్సాహపరిచే విషయం ఏమిటంటే.. జీ తెలుగులో సినిమా ప్రసార సమయంలో, ఛానల్ ఒక ఆకర్ష జీ యమైన పోటీని నిర్వహిస్తోంది. సినిమా ప్రసా రం అంతటా ప్రేక్షకులు ఐదు ప్రశ్నలు సమా ధానం ఇవ్వాల్సి ఉంటుంది. ఈ కాంటెస్ట్‌లో పాల్గొనేందుకు వీక్షకులు క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేయవచ్చు లేదా ఇచ్చిన నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు. ప్రతి ప్రశ్న తరువాత లక్కీ విజేతలకు అద్భుతమైన బహుమతులు అందజేస్తారు. మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు జీ తెలుగులో మాత్రమే, తప్పక చూడండి.



జీ తెలుగులో ప్రసారమయ్యే మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి

## .రైతు బాంధవుడు మహానేత వైఎస్ఆర్

అనంతపురం సిటీ, డిసెంబర్ 21 ప్రభాతవార్త

.రైతు బాంధవుడు మహానేత వైఎస్ఆర్ అని ఆయన మరణించి ఏళ్ల గడుస్తున్నా నేటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికొనియాడారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలోని రుద్రం పేటలో ఎంఎస్ఎస్ సంస్థ వ్యవస్థాపకులు సాధిక్ ఎంపిటిసి మహాబూబిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహానేత వైఎస్.రా జశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మలు పాల్గొని విగ్రహావిష్కరణను చేశారు. ఈసందర్భంగా మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహాన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కేక్‌ను స్థానిక నేతలతో కలిసి కట్ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కరువు నిలయమైన అనంతపురం జిల్లాలో కృష్ణ జలాలను అందించి రైతుల కష్టాలను తీర్చారని కొనియాడారు. తండ్రి అడుగు జాడల్లో నేడు ముఖ్య మంత్రి నడుస్తూ సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హత ప్రామాణికంగా ప్రజలందరికీ ఇస్తున్నారన్నారు. జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. మహానేత వైఎస్ఆర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారన్నారు. ఎంఎస్ఎఫ్ వ్యవస్థాపకులు సాధిక్ మహానేత వైఎస్ఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సర్పంచు పద్మావతి, జెసిఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీని వాసరెడ్డి, రూరల్ క్లస్టర్ కన్వీనర్ హుస్సేన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, ఎంపిపి వరలక్ష్మి, జడ్పిటిసి జూటూరు చంద్ర, నాయకులు నారా యణరెడ్డి, ఆదినారాయణ నాయక్, చంద్రశేఖర్‌రెడ్డి, తిరుపతినాయుడు, ఆలమూరు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


వైఎస్ఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

## పదవరోజు కొనసాగుతున్న అంగన్‌వాడీ వర్కర్ల సమ్మె
### రోజురోజుకి ఉధృతం అవుతున్న సమ్మె..- బరోడ్డుపై వంతటా వార్పు చేసిన అంగన్‌వాడీ వర్కర్లు

కూడేరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త

మండల కేంద్రంలో బుధవారం అంగన్‌వాడీ వర్కర్లు రిలే దీక్షలో భాగంగా తహశీల్దారు కార్యాలయం ముందు వంటా వార్పు కార్యక్ర మాన్ని నిర్వహిఁచా రు. ఈ సందర్భంగా తమ సమస్యలు పరిష్కరి ంచేంత వరకు రిలే దీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. నేటికీ 10 రోజులు కావస్తున్నా ప్రభుత్వం స్పందిం చకపోవడం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మొండి వైఖరితో నిమ్మకు నీరెత్తిన ట్లుగా వ్యవహరిం చడం హేయమైన చర్యగా ఉందని వారు ఎద్దేవా చేశారు. ప్రభుత్వం స్పందించేంత వరకు తమ రిలే దీక్షలు ఆపేది లేదంటూ వారు ఖరా ఖండిగా ఆవేదన వ్యక్తం చేశారు. పక్క రాష్ట్రం తెలంగాణాలో అంగన్‌వాడీ వర్కర్ల వేతనాలు పెంపు అడగకుండానే పక్క రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మ ఏనిఫెస్టోలో భాగంగా ఇచ్చిన మాటకు కట్టుబడి వేతనాలు పెంచడం సబబుగా ఉందన్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వం అందించేంత వరకు అంగన్‌వాడీ వర్కర్లు రాష్ట్ర వ్యాప్తంగా రిలే దీక్షలో ఆపేది లేదంటూ వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్ల యూనియన్ సంఘం అధ్యక్షురాలు రామాంజినమ్మ, పారిజాత, కార్యదర్శి నిర్మలాదేవి, ఆశాబి, లీలావతి, అక్కమ్మ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, నారాయణరెడ్డి, వీరప్ప తదితరులు పాల్గొన్నారు.


రోడ్లపై అంగన్‌వాడీ వర్కర్లు వంటా వార్పు చేస్తున్న దృశ్యం


నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సిఐటియు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు

## సంక్షేమాభివృద్ధి జరగాలంటే సీఎంగా మళ్లీ జగనే రావాలి
### - ఆహార భద్రత సలహా మ ండల సభ్యులు గుజ్జర్ లక్ష్మణ్‌కుమార్

అనంతపురం కల్చరల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త

సంక్షేమాభివృద్ధి జరగాలంటే సీఎంగా మళ్లీ వైఎస్ జగన్‌మోహాన్‌రెడ్డి రావాలని ఆహార భద్రత సలహా మండలి సభ్యులు గుజ్జల లక్ష్మణకుమార్ పేర్కొన్నారు. గురు వారం గుజ్జల లక్ష్మణ్‌కుమార్ ఆధ్వ ర్యంలో అయ్యప్ప స్వామి పూజ నిర్వహించి ముఖ్యమంత్రి ఆరోగ్య ంతో నూరేళ్ల పాటు చల్లగా ఉండాలని, మరెన్నో పుట్టిన రోజులు జరుపుకో వాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్షేమ అభివృద్ది ప్రజలకు సక్రమంగా అందాలంటే మళ్లీ జగన్ సీఎం కావాలన్నారు. అనంతరం అయ్యప్ప పూజలో ప్రత్యేక భజనలు, పాటలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.


అయ్యప్పస్వామి పూజల్లో పాల్గొన్న అయ్యప్ప స్వామి మాలధారులు

## మాటతప్పని....మడమతిప్పని నాయకుడు సిఎం జగన్
### కట్టకిందపల్లి వైకాపా నాయకుడు నీరుగంటీ నారాయణరెడ్డి

అనంతపురం రూరల్, డిసెంబర్ 21ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగ న్ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ లను 99.9 శాతం అమలు చేసి మాటతప్పని మడమతిప్పని నాయ కుడుగా నిలిచిన సిఎం వైఎస్. జగనన్నని రూరల్ మండలం కట్టకిందపల్లి వైకాపా నాయకుడు నీరు గంటీ నారాయణ రెడ్డి తెలిపా రు. అనంత రూరల్ మండలం లో వైకాపా నాయకులు ఆధ్వర్యంలో ఎపి ముఖ్యమంత్రి, వైకాపా అధినేత వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కట్టకిందపల్లి వైకాపా నాయకుడు నీరుగంటీ నారాయణరెడ్డి పాల్గొన్ని మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులు, కార్మికులు,పేద ప్రజలు,నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నిప్పిన దేవుడు సిఎం వైఎస్. జగన్ అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను 56 నెలల పాలనలోనే 99.9 శాతం అమలు చేసి మాటతప్పని మడమతి ప్పని నాయకుడు సిఎం జగనేన్నారు. జగన్ పాలన వైపు దేశం మొత్తం ,చూస్తుంద న్నారు.ఈకార్యక్రమంలో వైకాపానాయకులు,కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.


జగన్ చిత్రపటానికి కేక్ తినిపిస్తున్న దృశ్యం.

## జిల్లాలో కరువు నివారణకు 10 వేలకోట్లు ప్రకటించాలి
### - ఎపి రైతు సంఘం నేతలు డిమాండ్

రాప్తాడు, డిసెంబర్ 21 ప్రభాతవార్త

రాప్తాడు మండలంలోని కరువు సహాయక చర్యలు చేపట్టాలి, రైతుల అప్పులను మాఫీ చేయాలని, పంట నష్ట పరిహారం కౌలు రైతులకు చెల్లించాలి. ఉపాధి మామీ పనులను 200 రోజులు కల్పించి రోజు వారి కూలీ 600 రూపాయలను ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సం ఘం మండల కమిటీ ఆధ్వర్య ంలోరాప్తాడు, ప్రసన్నాయ నపల్లి సచివాలయంలో వినతి పత్రం ఇచ్చి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమా ండ్ చేశారు. వినతిపత్రం ఇచ్చి వారిలో ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, మండల కార్యదర్శి ఎం.పోతులయ్య, మం డల నాయకులు బి.చంద్రశేఖర్‌రెడ్డి, నారాయణస్వామి, లింగనపల్లి సుబ్బిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. జిల్లాలోని ఈ సంవత్సరం తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పాడ్డాయి. వర్ష ప్రభావం పరిస్థితుల వల్ల ఖరీఫ్‌లో వేసిన ఒక్క పంట కూడా చేతికి రాలేదన్నారు. పంటలు సాగు చేసిన కౌలు రైతులకే నష్ట పరిహారం అందివ్వాలని రైతులకు ఆదుకోవడానికి పలు డిమాండ్లను చేశారు. జిల్లాకు 10వేల కోట్లుకరువు ప్యాకేజీని ప్రకటించాలి, పంట సాగు చేసి నష్టపోయిన రైతుకు 5వేలు ఎకరాకు అందించాలని తదితర డిమాండ్లను చేశారు.


వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నేతలు

## వినియోగదారుల హక్కులపై వ్యాసరచన.. వక్తృత్వపు పోటీలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త

జాతీయ వినియోగదారుల వారోత్సవాలలో భాగంగా జిల్లా సైన్స్ సెం టర్, అనంతపురంలో గురువారం విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మొదటి బహుమతి సాధించిన వారు ఈ నెల 24న విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొ నాలని, మిగిలిన వారికి 24వ తేదిన అనంతపురం రెవెన్యూ భవన్‌లో బహు మతి ప్రధానం చేయబడుతుందని జిల్లా ఉప విద్యాశాఖాధికారి బి.శ్రీనివాస్‌రావు తెలియజేశారు. విజేతలను జిల్లా విద్యాశాఖాధికారి వి.నాగరాజు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో సైన్స్ క్యూరేటర్ బాలమురళీకృష్ణ, ప్రధా నోపాధ్యాయులు అజంతుల్లా, రామాంజినేయులు, ఆనంద భాస్కర్‌రెడ్డి, అమరనాథ్ కనూ స్యూమర్ ప్రొటెక్షన్ ఫోరం అధ్యక్షులు మోహన్ పాల్గొన్నారు.




## ఘనంగా గ్రంథాలయంలో ముఖ్యమంత్రి జన్మదినోత్సవ వేడుకలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త

అనంతపురం కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఛాంబర్‌లో ఎల్ఎం ఉమామోహన్‌రెడ్డి అధ్యక్షతన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అధ్యక్షులు ఉమా కేక్‌కట్ చేసి సిఎంకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జగన్‌మోహన్‌రెడ్డి సిఎం అయిన తర్వాత రాష్ట్రం అభివృద్ధి పదంలో నడిపించాడని మహిళా కార్యకర్తలకు మంచి పదవులు ఇచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎల్ఎం మోహన్‌రెడ్డి, కార్యదర్శి పి.రమ, జిల్లా వైసీపీ నాయకులు ఎల్ఎం. విష్ణువర్ధన్‌రెడ్డి, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి ఎన్‌సి బాల నరసింహారెడ్డి, సతీష్ నారాయణ ఇతర కార్యకర్తలు గ్రంథాలయ సిబ్బంది, వి.సుబ్బ రత్నమ్మ, కమ్మన్న, రవికుమార్, శ్రీ నివాసులు, రామాంజినేయులు, ప్రతాప్, కృష్ణా, ఆంజినేయులు, జయరామ్, గోవింద, బొజ్జేనాయక్, శంకర్, కాజా, వెంకటేష్, మల్లికార్జున, కావేరి తదితరులు గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న దృశ్యం

## బాబుషూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటి

.రాప్తాడు, డిసెంబర్ 21 ప్రభాతవార్త

మండలకేంద్రంలో శుక్రవారం బాబుషూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం ఇంటింటికీ వెళ్లి పథకాల గురించి తెలియజేయడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి పరిటాల సునీత హాజరు అవుతారని మండల కన్వీనర్ పంపు కొండప్ప తెలిపారు. నాయకులు, కార్యకర్తలు శుక్రవారం మధ్యాహ్నం 2:30 గంటలకు హాజరు కావాలని కోరారు.


మాజీ మంత్రి పరిటాల సునీత

## జగన్ పుట్టిన రోజు సందర్భంగా కేక్‌కు బదులు పాలతో అభిషేకం

కూడేరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త

కూడేరు మండలంలోని కలగళ్ల గ్రామంలో అంగరంగ వైభవంగా జగన్ పుట్టిన రోజు వేడుకలు వాలంటీర్ల ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా వాలెంటీర్లు అందరూ జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పాలలాగే స్వచ్ఛమైన కల్మషం లేని ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర ప్రజల అవసరాలను తీర్చేందుకు వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలకు సేవ చేయడానికి వాలంటీర్‌గా తమను కూడా భాగస్వామ్యం చేసి తమ యొక్క 50 కుటుంబాల పరిధిలో తమను కూడా ప్రజా సంక్షేమంలో భాగం చేసినందుకు ఎల్లప్పుడూ ఒక వాలంటీర్‌గా ప్రజల సమస్యలు తీరుస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. ఈ సందర్భంగా మొదటిలో 5వేలు గౌరవ వేతనం తమకు గుర్తింపు తెస్తుందా అనే ఆలోచనలో పడి నేటికీ నాలుగో సంవత్సరంలో దిగ్విజయంగా తమ వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తూ జిల్లా వ్యాప్తంగా తమకు వాలెంటీర్‌గా మంచి గుర్తింపు వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతి వరాలమ్మ, గౌతమి, మహేష్, హరి పాల్గొన్నారు.


సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

## సంక్షేమం అభివృద్ది జగన్‌తోనే సాధ్యం
### - సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి

శింగనమల, డిసెంబర్ 21 ప్రభాతవార్త

సంక్షేమం, అభివృద్ధి జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను ఆయన కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం మరోసారి కొనసాగాలంటే మరో సారి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిదగా కొనసాగాలన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా సంక్షేమం అమలు చేస్తున్న ప్రభుత్వం వైకాపా ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యోగేశ్వరి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ గీతాభాయి, గాండ్ల కార్పోరేషన్‌డైరెక్టర్ నర్సయ్య, రైతు సంఘం నాయకులు ఎ న్‌వి.నారాయణ, ఉల్లికల్లు పరందామరెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ వెంకటనారాయణ, మల్లికార్జునరెడ్డి, సర్పంచు వెంకటరాముడు, శ్రీనివాసులు నాయక్, రవికుమార్‌నాయక్, భాస్కర్‌రెడ్డి, ఎల్.రాజు, రామాంజినేయులు, ఆ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న వైసీపీ నేతలు

## కూడేరులో అంగరంగ వైభవంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు
### - ముఖ్య అతిథిగా హాజరైన జోనల్ ఇన్‌చార్జ వైసీపీ యువనేత వై.ప్రణయ్‌కుమార్‌రెడ్డి


కేక్ కట్ చేస్తున్న వై.ప్రణయ్‌కుమార్‌రెడ్డి


మొక్కలను నాటుతున్న దృశ్యం

కూడేరు, డిసెంబర్ 21 ప్రభాతవార్త

మండల పరిధిలోని స్థానిక వైఎస్ఆర్ సర్కిల్‌లో ఎంపిపి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో జగన్ జన్మదిన దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా జోనల్ ఇన్‌చార్జ్ వైఎస్ఆర్‌సిపి యువనేత ప్రణయ్‌రెడ్డి ముక్య అతిథిగా హాజరయ్యాయి. ముందుగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్ వైఎస్ఆర్ కార్యకర్తల సమ్మేళనంలో నినాదాలు చేశారు. అనంతరం వైఎస్ఆర్‌సిపి నాయకులు కార్యకర్తలు వద్ద కేక్ కట్ చేశా రు. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ.. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా దూసుకు పోతు న్నటు వంటి జగన్ మోహన్‌రెడ్డి ఆశ యాలను ఎవరు అడ్డుకోలేరని అంతే కాకుండా అనునిత్యం ప్రజల కోసం తప్పిస్తూ ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తూ ముందుకు పోతున్నటువంటి జగన్‌మోహన్‌రెడ్డికి ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని నియో జకవంలోని ప్రజలందరికీ మరెన్నో సంక్షేమ పలాలు అందాలని ఆకాంక్షించారు. అదే విధంగా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉరవకొండ విజయాన్ని బహుమతిగా అందజేస్తామని తెలియజేశారు.

అంతేకాకుండా స్థానిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు బ్రెడ్లు అని పెట్టారు అలాగే వైఎస ఆర్‌సిపి సంక్షేమాన్ని గుర్తుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాల్లో పచ్చని మొక్కలు గుర్తుగా నాటారు పెరుగు తున్న మొక్కలు జగన్ సంక్షేమ ఫలాలకు చిహ్నాలుగా అంచలంచలుగా పెరిగి అందరికీ చల్లటి నీడని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి నారాయణరెడ్డి, వైస్ ఎంపిపి దేవా కూడేరు మండల ఎంపిటిసి వెంకట లక్ష్మమ్మ తోపుదుర్తి రామాంజినేయులు, బైరెడ్డి రామచం ద్రారెడ్డి, మంజునాథ్‌రెడ్డి, వైఎస్ఆర్‌సిపి నాయకులు పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు వైఎస్ఆర్‌సిపి కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

Form No.3
(See Regulation-15 (1)(a)]/16(3)
SUMMONS UNDER SUB-SECTION (4) OF SECTION 19 OF THE ACT, R/W SUB-RULE (2A) OF RULE 5 OF THE DRT (PROCEDURE) RULES, 1993
BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II, 1st FLOOR, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD-500001
O.A. No. 526 / 2023
Between:
**Union Bank of India (Erstwhile Andhra Bank)** New Town Branch, Ananthapur. ...Applicant
And
**M/s. Sai Srinivasa and Co.** Rep. by its Prop Mr. A. Venkata Naidu, R/o Plot No.38, Engineering College Road, Old SBI Colony, Ananthapur, A.P-515001 ...Defendant No.1
Whereas **O.A. No. 526 of 2023** was listed before Hon'ble Presiding Officer on **01-02-2024.**
Whereas this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for Recovery of debts of **Rs.1,01,75,094.86 ps** (application along with copies of documents etc., annexed)
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:
(1) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted.
(ii) To disclose particulars of properties or asset otherthen properties and assets specified by the applicant under serial number 3A of the original application.
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties.
(iv) You shall not transfer by way of sale. lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal.
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposits such sale proceeds in the account maintained with the bank or financial institution holding security over such assets.
You are also directed to file the written statement with a copy thereof furnished the applicant and appear before Registrar on **01-02-2024 at 10.30 A.M.** failing which the application shall be heard decided in your absence.
Given under my hand and seal of the tribunal on this date of **20th December 2023.**
**Signature of the Authorised Officer issue Summons**

## ఆత్మ విశ్వాసానికి ప్రతీకలు మీరు
### - ధైర్యంగా ముందుకు సాగండి.. అందని విజయాలు సొంతం చేసుకోండి - అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవంలో పెద్దన్న

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త

అసహాయులు కాదు.. కార్యశూరులు మీరు.. గట్టిగా తలుచుకుంటే మీరు సాధించలేనిది ఏదీ లేదు. ఆత్మ విశ్వాసంతో ముందుకు కదలండి అని విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న వికలాంగులకు పిలుపునిచ్చారు. స్థానిక ఎన్జీఓ హోంలో గురువారం జరిగిన అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమానికి ఎంఆర్‌పిఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు స్వాతంత్ర్యకుమారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పెద్దన్న మాట్లాడుతూ.. వికలాంగులు నిరాశ, నిస ్పృహలతో కుంగిపోకుండా అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. మీ లక్ష్య సాధనలో అడ్డంకులు ఎదురైనా, అధికారులు సహకరించకున్నా మీకు తోడుగా, నీడగా మేము ఉ న్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని వివిధ మండలాలకు చెందిన వందలాది మంది వికలాంగులతోపాటు విహెచ్‌పిఎస్ నాయకులు సాకే సొరప్ప, కురుబ నాగరాజు, శ్రీనివాసులు, రేకులకుంట రామాంజినేయులు, మహిళా న ఆయకురాలు జయమ్మ స్మార్ట్ మధు, సిద్దప్ప, ఆంజినేయులు, జగన్నాథ్, వెంకటేశ్వరరెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పెద్దన్న

## అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

శింగనమల, డిసెంబర్ 21 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని పది రోజులుగా నిరసన తెలుపుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, వెంటనే స్పందించి వారి సమస్యలను పరిష్కరి ంచాలని కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప, జిల్లా కార్యదర్శి నాగేంద్ర, సహాయ కార్యదర్శి భాస్కర్, దీక్ష చేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులకు సంగీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల కార్యదర్శి సుంకన్న, అంగన్‌వాడీ ప్రాజెక్టు లీడర్ రమణమ్మ, మండల అధ్యక్షురాలు భారతి, ప్రమీళ, ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని వర్కర్లు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.


అంగన్‌వాడీ ఉద్యోగులకు సంగీభావం ప్రకటిస్తున్న సిపిఎం నేతలు

## సీఎం జగన్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి శమంతకమణి

శింగనమల, డిసెంబర్ 21 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా గురువారం నియోజక వర్గ పరిధిలోని బుక్క రాయ సముద్రం మండలం ఎస్ఆర్ఐటి ఇంజినీరింగ్ కళా శాలలో నిర్వహించిన మెగా రక్తదాన శిభిరంలో మాజీమంత్రి శమంతకమణి పాల్గొ న్నారు. ఈమె తోపాటు మాజీ ఎమ్మెల్యే యామిని బాల, వైసీపీ సీనియర్ నాయకులు బలపనూరు అశోక్ పాల్గొన్నారు.


రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి శంతకమణి

## జాతీయ స్థాయికి ఎంపికైన రాప్తాడు క్రీడాకారులకు దండు రామాంజినేయులు ఆర్థిక సాయం

రాప్తాడు, డిసెంబర్ 21 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నతలో చదువుతున్న నరసింహా, అంజలి ప్రియ, ఇందు జూనియర్‌త్రోబాల్ రాష్ట్ర జట్టుకు ఎంపికై తమిళనాడులో కోయంబత్తూరులో జరిగే జాతీయ స్థాయి క్రీడా పోటీలలో ఈ నెల 27 నుంచి 29 వరకు పాల్గొనున్నారు. మన రాష్ట్రముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకొని రాప్తాడు వైఎస్ఆర్‌సిపి నాయకులు దండు రామాంజినేయులు ఈ నిరుపేద క్రీడాకారులకు ఆర్థికంగా ఆదుకొని ఒక్కొక్కరికి 5 వేల రూపాయల చొప్పున 15 వేల రూపాయలు ఖర్చుల నిమి త్తం అందజేశారు. ఈ విధంగా నిరుపేద క్రీడాకారులను ఆదుకోవడం పట్ల దండు రామాంజినేయులుని పాఠశాల సిబ్బంది పిడిలు రాజశేఖర్‌రెడ్డి, ఎన్. కేశవమూర్తి, సీనియర్ క్రీడాకారులు ఆది, తరుణ్, చైతన్య, నాగేష్ అభినం దనలతో ముంచెత్తారు. ఇలాంటి దాతల సాయం ముమ్ముందు ఎంతో మందికి స్పూర్తినిచ్చింది తెలియజేశారు.


ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

## సమగ్ర శిక్ష ఉద్యోగులు జిల్లా కలెక్టరేట్ వద్ద రెండవ రోజు సమ్మె - చెవిలో కాలిప్లవర్ పెట్టుకొని నిరసన

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 21 ప్రభాతవార్త

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎస్ఎ జెఎసి జిల్లా చైర్మన్ కె.విజయ్ అధ్యక్షతన జిల్లా కలెక్టరేట్ వద్ద సమ్మె నిర్వహించడం జరిగింది. సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని సమగ్ర శిక్ష ఉద్యోగులను మోసం చేసిందని చెవిలో కాలీప్లవర్ పెట్టుకొని ఉద్యోగులు నిరసన చేశారు. రెగ్యులర్ చేయాలని నిరసనలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో మనోహర్, సిఆర్‌పి నాయకులు అంజన్‌రాజు, దేవి, మోహన్, శంకర్‌బాబు, రామాంజినేయులు, డేటా ఎంట్రీ ఆపరేటర్స్ శంకర్‌రెడ్డి, దాదు, మండల్ లెవెల్ అకౌంటెంట్, రామ్మోహన్, అనిల్, వినయ్, మెసెంజర్, అరుణకుంటపన్న, లింగరాజు, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షపై అవగాహన

శింగనమల, డిసెంబర్ 21 ప్రభాతవార్త

వ్యవసాయ సాగులో భూసార పరీక్ష అనేది రైతులకు ఎంతో ఉపయోగకరమని బద్వేల్ ఎస్‌బివిఆర్ అగ్రికల్చర్ కళాశాల విద్యార్థులు తెలిపారు. మూడు మాసాల శిక్షణలో భాగంగా శింగనమల మండలం ఈస్ట్ నర్సాపురం గ్రామం వచ్చారు. రైతులతోపాటు వ్యవసాయ సాగులో విద్యార్థులు పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం గ్రామంలో రైతులసమావేశం ఏర్పాటు చేసి భూసార పరీక్షపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిటి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి




బిటి రోడ్డు పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

అనంతపురం, డిసెంబర్ 21 ప్రభాతవార్త బ్యూరో

రామగిరి మండల కుంటి మద్ది గ్రామం నుంచి సుద్దకుంటపల్లి గ్రామం వరకు నిర్మించనున్న బిటి రోడ్డుకు రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి గురు వారం భూమిపూజ చేశారు. ఒక కోటి 60 లక్షల రూపాయల నిధులతో ఈ రోడ్డును నిర్మించను న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు. నిర్మాణ పనులు నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టంను ఆదేశించారు. ఈ రోడ్డు సరిగా లేక ప్రయా ణానికి ఆయా గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతుం దేవారు. ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న కలను నెరవేర్చిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

04ATP21_04ATP21.qxd 21-12-2023 PM 10:29 Page 1



# ఘనంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

## - ఆసుపత్రిలో పాలు బ్రెడ్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే శంకర్ నారాయణ
## - సానే ఉమారాణి ఆధ్వర్యంలోరక్తదాన శిభిరం


కేకు కోస్తున్న ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్‌నారాయణ


రక్తదాన శిభిరం ప్రారంభిస్తున్న సానే ఉమారాణి

పెనుకొండ, డిసెంబర్ 21 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఆ పార్టీ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యేమాలగుండ్ల శంకర్‌నారాయణ ఆధ్వర్యంలో మడకశిర రోడు లోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి, విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీరాములు, మున్సిపల్ చైర్మన్ ఉమర్ ఫరూక్, మండల పార్టీ కన్వీనర్ నాగులూరు బాబు, పట్టణ కన్వీ నర్ బోయ నరసింహులు, నాయకులు రామ్మోహన్‌రెడ్డి వైశాలి జయ శంకర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, కౌన్సిలర్లు రఘునాథరెడ్డి తయ్యూబ్, సద్దాం బోయ బాబు శ్రీరాములు గణేష్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**సానే ఉమారాణి ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని వైఎస్ఆర్‌సిపి నాయకురాలు సానే ఉమారాణి ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం ఏర్పాటు చేశారు. ముందుగా పట్టణంలోని వైఎస్ఆర్ విగ్రహాని కి పూలమాలలు వేసి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుక లు ఘనంగా నిర్వహించారు. సానే ఉమారాణి కార్యాలయం వద్ద రక్తదాన శిభిరం ప్రారంభించారు. వైఎస్ ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేసి తప్పనిసరి జగన్‌మో హ న్‌రెడ్డి పట్ల ఉన్న అభిమానం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సుధాకర్‌రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కృష్ణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిత, ప్రజాసంక్షేమమే లక్ష్యం - ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి


ఎమ్మెల్యే పట్టాలు పంపిణీ చేస్తున్న దృశ్యం


ఎమ్మెల్యే ఆరోగ్యశ్రీకార్డులు అందచేస్తున్న దృశ్యం

గుత్తి, డిసెంబర్ 21 ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం 620 కోట్ల వ్యయంతో విద్యార్థులకు ట్యాబ్‌లు అందచేస్తోందని తద్వారా పరిజ్ఞానం మరింత పెంపొందుతోందని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. రైతులు, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా జగన్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గుత్తి పట్టణంలో గురువారం ఆయన సుడిగాలి పర్యటన గావించా రు. పలు సంక్షేమ పథకాల కార్యక్రమాల్లో హాజరయ్యారు. జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్‌లో ఎంఇఒ రవినాయక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. అనంతరం ఆర్‌అండ్‌బి అతిది : గృహం ప్రాంగణంలో తహశీల్దార్ మహబూబ్‌బాష ఆధ ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల వ్యాప్త ంగా 215 మంది రైతులకు 294 ఎకరాల భూ మిని సాగుపట్టాలుగా పంపిణీ చేశారు. పట్టాలు పొందిన రైతులు ప్రభుత్వ సహకారంతో పంటలు సాగు చేసుకోవాలని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే ఆకాం క్షించా రు. తదుపరి 11వ సచివాలయంలో జరిగిన ఆరోగ్యశ్రీ సురక్ష-2 కార్యక్ర మంలో ప్రజలకు ఆరోగ్యశ్రీ కార్డులను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని రీతిలో 25 లక్షల రూపాయల వరకు పేదలకు ఉచిత వైద్య సౌకర్యాలు అందుతాయనా న్నరు. క్యాన్సర్ లాంటి చికిత్సలకు ఎలాంటి పరిమితి లేదన్నారు. ఇచ్చిన హామీల కంటే అదనంగా ముఖ్యమంత్రి జగన్ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని రాబోవు ఎన్ని కల్లో ఆయనను మరోదఫా సిఎం చేయాలని కోరారు. ఆయా కార్యక్ర మాల్లో మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, వైస్‌చైర్మన్లు వరక్ష్మి యాదవ్, పద్మల తారెడ్డి, ఎంపిపి విశాలాక్షి, ఎంపిడిఒ శ్రీనివాసులు, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులు, కౌన్సిలర్లు వరదరాజులు, వాల్మీకి శివ, నరేష్, ఫారుక్, అరవి ంద్, రమణ, వైకాపా ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, పట్టణ, గ్రామీణ కన్వీనర్లు హుసేన్‌పీరా, గోవర్ధన్‌రెడ్డి, జిల్లా నాయకులు క్రషర్ మధుసూదన్‌రెడ్డి, రాజ్ కుమార్‌రెడ్డి, బేడల వెంకటరాముడు, ప్రవీణ్‌కుమార్, మల్లయ్య యాదవ్, సుభాష్‌రెడ్డి, పివి రంగారెడ్డి, సికిందర్, అన్వర్, దస్తగిరి, హరినాథ్‌రెడ్డి, అన్సర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఏ కష్టమొచ్చినా అండగా వుంటా..

## ఇంటింటా ప్రచారం నిర్వహించిన ఎంఎల్‌ఏ కేతిరెడ్డి


సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎంఎల్‌ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

బత్తలపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త

నియోజకవర్గంలోని ప్రజలకు ఏ కష్టమొచ్చినా తాను ఎళ్లవేళలా అండగా వుంటానని, ప్రజా సేవ చేయడానికే తాను రాజకీయాలలోకి వచ్చినట్లు ఎంఎల్‌ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గరిశనపల్లి, జలాలపురం, నెత్తివారంపల్లి గ్రామాలలో ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న ఎంఎల్‌ఏ ప్రభుత్వం నుండి ప్రజలకు డిబిటి ద్వారా అందిన ప్రగతిని వివరించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ ఆయా గ్రామాలలో నాయకులు, కార్యకర్తలు మఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మధినాన్ని పురష్కరించుకుని ఏర్పాటు చేసిన కేక్‌లను కట్‌చేశారు. అనంతరం గ్రామాల లోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వైకాపా ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు 99శాతం మేనిఫెస్టోలోని పథకాలను అందించామని, సంక్షేమంలో మన రాష్ట్రం దేశంలోని మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని, దీనిని మనసులో పెట్టుకు ని మరోసారి ముఖ్య మంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని, ఎంఎల్ఏగా తనను ప్రజలు ఆదరించాలని కోరారు. అంతకు ముందు గ్రామాలకు విచ్చేసిన ఎంఎల్‌ఏకు నాయకులు, కార ్యకర్తలు ఘణ స్వాగతం పలికారు. ఈ పర్యటనలో ఎం ఎల్ఏ వెంట ఎం పిపి బగ్గిరి త్రివేణి, జెడ్పిటిసి కోటి సుధ, వైస్ ఎంపిపి వెంగళరెడ్డి, మం డల కన్వీనర్ జయ రామిరెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, వైకాపా జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, సచివాలయ కన్వీనర్ రాంభూపాల్‌రెడ్డి, సొసైటి అధ్యక్షులు శ్రీనివాసులు, నాయకులు శ్రీనివాసులురెడ్డి బ్రదర్స్, సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం కోసం పకడ్బంధీగా ఏర్పాట్లు చేపట్టాలి

## - జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్


అధికారులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 21 ప్రభాతవార్త

జిల్లాలో ఆడుదాం ఆంధ్ర కార ్యక్రమాన్ని నిర్వహించేందుకు పకడ్బంధీగా ఏర్పాట్లు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం నగరంలోని పిటిసి గ్రౌండ్‌లో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమ ం ప్రారంభోత్సవ ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ పరిశీలిం చారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26వతేదీ ఆడుదాం ఆంధ్ర కార ్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని, ప్రారంభ కార్యక్ర మం కోసం పిటిసి గ్రౌండ్‌లో ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లను చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభు త్వం అత్యంత ప్రతిష్టాత్మ కంగా ఆడుదాం ఆంధ్ర కార్య క్రమాన్ని నిర్వహిసో ్తదన్నారు. ఇందులో భాగంగా క్షేత్రస్థాయిలో క్రీడా నైపుణ్యం కలిగిన యువతను గుర్తించాలని, ప్రతి ఒక్కరికి ఈ కార ్యక్ర మంపై అవగాహన కల్పిం చాలన్నారు. క్రీడాకారు లకు అవసరమైన సదు పాయాలు కల్పించాలన్నారు. ఐదు రకాల క్రీడలకు సంబం ధించి ఏర్పాట్లు పూర్తి చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఒ గ్రంధి వెంకటేష్, డిఎస్‌డిఒ నరసింహారెడ్డి, డిఎల్‌డిఒ ఓబులమ్మ, నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ రమణారెడ్డి, ఆయా శాఖల అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# యువగళం ముగింపు సభ చారిత్రాత్మకం.. కాలవ శ్రీనివాసులు


మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

అనంతపురం, డిసెంబర్ 21 ప్రభాతవార్త బ్యూరో

.తెలుగుదేశం పార్టీ జాతీయప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ముగింపు సభ సమకాలిన రాజకీయాల్లో చారి త్రాత్మక ఘట్టంగా మిగిలిపోతుందని ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ దశాబ్దపు అతి పెద్ద రాజకీయ సభగా దానిని ఆయన అభివర్ణించారు. లక్షలాది మంది ప్రత్యక్షంగా హాజరై యువనేత లోకేష్‌బా బును నిండు మనస్సుతో ఆశీర్వ దించారన్నారు. యువగళం నవశకం పేరిట జ రిగిన వేడుకకు పెద్ద సంఖ్యలో యువకులు హాజరయ్యారన్నారు. టీడీపీ అది. నేత చంద్రబాబునాయుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్, టిడిపి జాతీ య ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, టీడీపీ ఎమ్మెల్యే, పొలిట్‌బ్యూరో సభ్య లు నందమూరి బాలకృష్ణలను ఒకే వేదికపై చూసిన తర్వాత వైఎస్ ఆర్‌సిపి లో ఓటమి భయం మొదలైందన్నారు. యువగళం పాదయాత్ర ముగింపు కాదని, అది ఒక నూతన నవశకం ప్రారంభాన్ని సూచిస్తుందని అభిప్రాయ పడ్డారు. సీఎం జగన్‌రె డ్డి తాడేపల్లి రాజభవనం తలుపులు బద్దలు కొట్టే వరకు సాగే యుద్ధంగా కాలవ పేర్కొన్నారు. 20 24లో ఆంధ్రప్రదేశ్‌లో మార్పు అత్యవసరమని, దాని ్న తీసుకురావడానికి టిడిపి-జనసేన ప్రభుత్వం ఏర్పా టు అవుతుందని జోష్యం చెప్పారు. సిబిఐ -ఈడి అవినీతి కేసుల్లో పీకల్లోతు కూరుకుపోయిన జగన్ లాంటి సైకో సీయం ఆంధ్రప్రదేశ్‌కు అవసరం లేదన్నారు దీనిపై ప్రజలు విజ్ఞతతో ఆలో చించాలని కాలవ కోరారు. రాష్ట్రానికి అభివృద్ధి, సంపద సృష్టిలో పేరొందిన చంద్రబాబు నాయుడు లాంటి డివిజన్ ఉన్న నాయకుడు కాలవ అన్నారు. రాష్ట్రమంతా ఇప్పుడు గట్టిగా హలో ఏపి బైబై వైఎస్ఆర్‌సిపి అనాలని ఆయన పిలుపునిచ్చారు.

# హిందూపురం వైసిపిలో మూడు ముక్కలాట

## - వేర్వేరుగా సిఎం జన్మదిన వేడుకలు - వైసిపి ఆవిర్భావం నుండి అదే తీరు

హిందూపురం, డిసెంబర్ 21 ప్రభాతవార్త

గ్రూపు తగాదాలకు పెట్టింది పేరు అయిన హిందూపురం వైసిపిలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మరోసారి గ్రూపు విభేదాలు రోడ్డున పడ్డాయి. వైసిపి ఆవిర్భావం నుండి హిందూపురంలో నాయకులు ఎవరైనా విభేదాలు మాత్రం కొనసాగుతూనే వున్నాయి. కుమ్ము లాటలకు కేరాఫ్ అడ్రస్సు అయిన కాంగ్రెస్ జీన్స్ నుండి పుట్టిన వైసిపిలో ఆ లక్షణాలు మామూలే అని పలువురు రాజకీయ విశ్లేషకులు పేర్కొం టున్నారు. సిఎం జన్మదినం సందర్భంగా గురువారం ఒకే ప్రదేశంలో ప్రధాన రహదారిపై వేర్వేరుగా ఆ పార్టీ ఇన్‌చార్జ్ దీపికవేణు ఆధ్వర్యంలో ఒకచోట, ఆ పక్కనే ఆగ్రోస్ కార్పోరేషన్ చైర్మన్ నవీన్ నేతృత్వంలో మరోచోట వేడు కలు జరుపుకున్నారు. అంబేద్కర్ సర్కిల్, సద్భావన సర్కిల్ వద్ద మైకుల హోరు, ట్రాఫిక్ జామ్‌తో జనం బేజారెత్తిపోయారు. కాగా పార్టీ సీనియర్ నేత కొండూరు వేణుగోపాల్‌రెడ్డి కూడా తన కోల్డ్ స్టోరేజ్ లో పలువురు పార్టీ శ్రేణులతో కలిసి వేడుకలు జరి పారు. ఇలా పార్టీ ముఖ్య నేత లు వేర్వేరుగా వేడుకలు జరు పుతూ బల ప్రదర్శన నిర్వహించారని చెప్పవచ్చు. మంత్రి వైసిపి రాయల సీమ రీజనల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హిందూపురం పర్యటనకు వచ్చినప్పుడు ఈ గ్రూపు నాయకులంతా ఒకే వేదికపైకి రావడం ఆ తరువాత చెరోదారి వెళ్లడం అందరికి తెలిసిందే. ఈ నేపథ్యంలో కొన్ని రోజుల్లో పెద్దిరెడ్డి పంచాయతీల వారిగా సమీక్షలు నిర్వహించేందుకు ఇక్కడే వారం రోజుల పాటు మకాం వేయనుండడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేపుతోంది.

# సంక్షేమ పథకాల సారధి వైఎస్ జగన్

## - టీడీ కిట్టు ఆధ్వర్యంలో ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు - 3వేల మంది మహిళలకు చీరలు పంపిణీ


మహిళలకు చీరలను పంపిణీ చేస్తున్న టీడీ కిట్టు

నల్లమాడ డిసెంబర్ 21 ప్రభాతవార్త,

బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపి సంక్షేమ పథకాల సారధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ యువనేత టీడి క్రిష్ణసుమన్‌రెడ్డి(కిట్టు) పేర్కొన్నారు. నల్లమాడలోని గిరిజన, ఎస్సీ కాలనీలలో గురువారం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి 52వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా నియోజకవర్గ నాయకులతో పాటు కుటుంబ సభ్యులు కలిసి టీడీ కిట్టు కేక్‌ను కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమం త్రి ఆశయ సాధనలో తమ వంతుగా జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురష్కరించుకొని టీడీ క్రిష్ణసుమన్‌రెడ్డి 3వేల మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న పలువురికి ఆర్థికసాయం అందజేశారు. ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సంక్షేమ పథకాలతో పాటు మెరుగైన వైద్యం అందించాలన్న ఉద్దేశ్యంతో దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి దేశంలో ఎక్కడ లేని విధంగా ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఆదే బాటలో ఆయన తనయుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిరుపేదలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన పేదల దేవుడని ఆయన పేర్కొన్నారు. ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి స్ఫూర్తితో ప్రజలకు తనవంతు సేవ చేయా లన్న ఉద్దేశ్యంతో గత నాలుగేళ్ళుగా నల్లమాడ ప్రాంత ప్రజలకు ఉచిత తాగు నీరుతో పాటు పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు టీడీ క్రిష్ణసుమన్‌రె డ్డి తెలిపారు. ఈ కార్య క్రమం లో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి టీడీ కేశవరెడ్డి, ఎంపీపీ సుని తాబా యి, ఎంపీటీసీ శివారెడ్డి, బాలాజీ విద్యా సంస్థల చైర్మన్ పోలే వెంకట రెడ్డి, పొరకల రా మాంజి నేయులు, వైసీపీ యూత్ విభాగం అధ్యక్షులు నర సింహారెడ్డి, టీడీ పృధ్వీ, రఫి, సుధాకర్‌రెడ్డి, ప్రకాష్, గణేష్, పెద్ద కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమేతిరిగి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేస్తాయి

## - ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి


కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యేదుద్దు కుం ట శ్రీధర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు

పుట్టపర్తి టౌన్, డిసెంబర్ 21, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే తిరిగి మరోసారి ముఖ్యమంత్రిని చేస్తాయని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని హనుమాన్ కూడలిలో వైఎస్ఆర్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆప ఆర్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 52 కెజీల కేక్‌నుకట్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ఐదు సంవత్సరాలుగా ఎన్నో సంక్షే మ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని, 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్‌సిపి తిరిగి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్న ధీమాను వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు మరో మూడు నెలల్లో వైసిపి ప్రభుత్వం దిగిపోతుందని పగటి కలలు కంటున్నాయని, మరో 30 యేళ్ళు అయినా జగనే ముఖ్యమంత్రిగా ఉంటారన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా వచ్చే ఎన్నికల్లో తమ విజయం ఖాయమని, నాయకులు, కార్యకర్తలు హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలకు ఏదో ఒక రూపంలో లబ్ధి చేకూరిందని, దీంతో ప్రజలు ప్రభుత్వంపై విశ్వాస ంతో ఉన్నారన్నారు. ఈ కార్యక్ర మంలో పుడా ఛైర్ పర్సన్ లక్ష్మినరసమ్మ, మున్సిపల్ ఛైర్మన్ తుంగా ఓబుళపతి, వైస్‌ఛైర్‌పర్సన్ శ్రీలక్ష్మి నారాయణరెడ్డి, వైస్ ఛైర్మన్ తిప్పన్న, కౌన్సిలర్లు సాయి గీత, చెరువు భాస్కర్ రెడ్డి, నెడ్ క్యాప్ డైరెక్టర్ మాధవ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు నర్సా రెడ్డి, రాష్ట్ర మహిళా కార్యదర్శి సాయిలీల, కవిత, కడపరాజా తదితరులు పాల్గొన్నారు.

# అందరి మేలు కోరే సీఎం సార్.. వెయ్యేళ్లు వర్ధిల్లు

## - పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి
## - రాప్తాడులో కేక్ కట్‌చేసి విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే


సీఎం జన్మదినం సందర్భంగా కేక్‌ను కట్ చేస్తున్న ఎమ్మెల్యే


ట్యాబ్‌లను అందజేస్తున్న దృశ్యాలు

రాప్తాడు, డిసెంబర్ 21 ప్రభాతవార్త

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల మేలు కోరుతున్న సీఎం సార్ మీరు వెయ్యేళ్లు వర్ధిల్లాలని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని గురువారం రాప్తాడులోని జిల్లా పరిషత్ పాటశాలలో కేక్‌కట్ చేసి అనంతరం 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ముందుగా ముఖ్యమంత్రికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. జగనన్న పుట్టిన రోజు పిల్లలకు జ్ఞాన సంపద మరింత పెంచుకునే విధంగా ట్యాబ్‌లు పంపిణీ చేస్తు న్నాం న్నారు. ఎనిమిదో తరగతి విద్యార్థులకు ముఖ్యమంత్రి గిఫ్ట్ ఇస్తున్నారన్నారు. రిటర్న్ గిఫ్ట్ మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి ముఖ్యమంత్రికి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, గృహ సారధులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, స్టోర్ డీలర్లు, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొనారు.

# యువగళం సక్సెస్‌తో వైసిపికి ఓటమి భయం

## - తెదేపా,జనసేన మహాకలయికతో 160 అసెంబ్లీ,25 ఎంపిస్థానాలు కైవసం చేసుకుంటాం - మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి


మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

శ్రీసత్యసాయిజిల్లా, డిసెంబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సక్సెస్‌తో వైసిపిలో ఓటమి భయం వెన్నాడుతోందని మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్రంలో తెదేపా, జనసేన మహాకలయికతో 2024 ఎన్ని కలకు శంఖారావంతో యువగళం నాందిపలికి ందన్నారు. ఈ సభలో పాల్గొన్న తెదేపా, జనసేన కుటుంబ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ రెండు పార్టీల కలయికతో రాష్ట్రంలో 160 అసెంబ్లీ స్థానాలు, 25కు 25 పార్లమెంట్ స్థానాలు దక్కించుకోవడం ఖాయ మని జోష్యం చెప్పారు. రాబోయే ఎన్నికలు జగన్ అహంకారానికి, ఆంధ్రప్రజల ఆత్మగౌరవానికి మధ్య జరిగే సమరంగా అభివర్ణించారు. ఈ పోరాటంలో తాడేపల్లి కోట తలుపులు బద్దలు కొట్టడం ఖాయమని, ప్రజా స్వామ్యంలో పాదయాత్ర చేస్తే అది పోరాటమని, రాక్షస పాలనపై పాదయాత్ర చేస్తే అది విప్లవంగా నిలిచిపోతుందన్నారు. నారాలోకేష్ 250 రోజుల పాటు సుదీర్ఘ పాదయాత్ర చేసి, ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసు కున్న వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోతారన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వం, పవన్‌కళ్యాణ్ కలయిక, నారాలోకేష్ బాబు కృషితో ప్రజలకు మరింత దగ్గర పాలన అంది ంచే ప్రజా ప్రభుత్వం త్వరలో రాబోతు ంద న్నారు. ఆడ బిడ్డ నిధి క్రింద 18 యేళ్ళు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500 చొప్పున యేడాదికి రూ. 18000లు, 5 సంవత్సరాలలో రూ.90 వేలు చెల్లి స్తామని, తల్లికి వందనం పథకం ద్వాఅర చదువుకునే పిల్లలు కలిగిన ప్రతి తల్లికి ఒక బిడ్డకు యే డాదికి రూ.15 వేలు చొప్పున, దీపం పథకం ద్వారా యేడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తామని, మహిళలకు ఆర్‌టిసి బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తామని, నారాలోకేస్ యువగళం నవశకం సభ విజయంతం చేసిన టిడిపి జనసేన కుటుంబ సభ్యులతో పాటు వేలాదిగా తరలివచ్చిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.

# ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు


ప్రభుత్వ ఆసుపత్రిలో ర్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ కాపు

రాయదుర్గం రూరల్,
డిసెంబర్ 21 ప్రభాతవార్త:

పట్టణంలో ఆద్వర్యంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మో హన్‌రెడ్డి జన్మ దిన వేడుకలను వైయస్ఆర్‌సిపి నాయకులు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరానికి ముఖ్యఅది :తులుగా ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, జిల్లా రెడ్‌క్రాస్‌సొసైటి ఛైర్‌పర్సన్ కాపు భారతి, యువ నాయకుడు కాపు ప్రవీణ్‌రెడ్డిలు హాజరై రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిండు నూరేళ్లపాటు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఆయన ప్రజలకు చేసిన సేవలను ప్రజలు గుర్తించారని ఇలాంటి ముఖ్యమంత్రిని మరో సారి ముఖ్యమంత్రి చేయాలని ప్రజలు బావిస్తున్నారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి చేసిన సేవలు దేశంలో ఏ ముఖ్యమంత్రి కూడా చేయలేదని, అనేక పథకాలను అమలుచేసి వాటిని అమలు పరిచిన ఘనత ఒక్క జగన్‌కే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ ఆర్‌సిపి ముఖ్య నాయకులు, జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిరిజనుల అభివృద్ధి కొరకు సీఎం జగన్ కృషి

## - ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి


వాల్‌పోస్టర్లు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

శింగనమల, డిసెంబర్ 21 ప్రభాతవార్త

రాష్ట్రంలో గిరిజనుల అభివృద్ధి కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావత పేర్కొన్నారు. గురువారం నియోజకవర్గ పరిధిలోని బుక్కరాయ సముద్రం మండలం బాలయోగి గురకుల పాఠశాలలో వాల్‌పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా జిపిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు మల్లికార్జుననాయక్, రాష్ట్రప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు నాయక్, వైఎస్ఆర్‌సిపి ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్‌నాయక్‌లు మాట్లాడుతూ.. ఈ నెల 7న జరిగే గిరిజన శంఖారావం సభను విజయవంతం చేయాలని జిల్లా వ్యాప్తంగా ఉన్న గిరిజనులందరూ 7వ తేదిన విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహిస్తున్న గిరిజన శంఖారావం సభకు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ నాయక్, సుమతి భాస్కర్‌నాయక్ తదితరులు హాజరయ్యారు.

# ఘనంగా ముఖ్యమంత్రి జన్మధిన వేడుకలు


కేక్ కట్ చేస్తున్న ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి


నాలుగురోడ్ల కూడలిలో పాల్గొన్న వైకాపా నాయకులు

బత్తలపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త

మండలంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మధిన వేడుకలు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘణంగా నిర్వహించారు. గురువారం మండల కేంద్రంలోని నాలుగురోడ్ల కూడలిలో జెడ్పిటిసి కోటి సుధ, వైకాపా జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ జయరామిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ బయపరెడ్డిలు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు చేస్తున్న సేవలను వివరించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను ముఖ్యమంత్రి పార్టీల కతీతంగా అభివృద్ధి పథంలోకి తీసుకుపోతున్నారన్నారు. రాబోయే ఎన్నికలలో ప్రజల ఆశీర్వాదంతో మరోసారి జగన్ ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. అంతకు ముందు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీసత్యసాయి జిల్లా సంయుక్త కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన అభిషేక్‌కుమార్


జిల్లాకలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్


తన ఛాంబర్‌లో బాధ్యతలు తీసుకుంటున్న సంయుక్త కలెక్టర్ దృశ్యం

శ్రీసత్యసాయిజిల్లా, డిసెంబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:

శ్రీసత్యసాయి జిల్లా నూతన సంయుక్త కలెక్టర్‌గా అభిషేక్‌కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. తొలుత జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబును క్యాంపు కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్ప గుచ్ఛం అందించారు. అనంతరం తన ఛాంబర్‌లో సంయుక్త కలెక్టర్‌గా పూర్తి బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలలో భాగంగా ఇక్కడ పని చేస్తున్న పూర్వపు సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్ స్థానంలో అభిషేక్‌కుమార్ నూతనంగా బాధ్యతలు స్వీకరించడంజరిగింది.